# తొలివలపు.. తొందరలు.. ఉసిగొలిపే తెమ్మెరలు

**చిత్రం: నోమ్మొకడిది సోకొకడిది (1973)**

**పాడినవారు: L R ఈశ్వరి**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

తొలివలపు.. తొందరలు
ఉసిగొలిపే తెమ్మెరలు
చెలితో నేను.. చలితో నీవు చేసే అల్లరులు..

తొలివలపు.. తొందరలు
ఉసిగొలిపే తెమ్మెరలు..
చెలితో నీవు.. చలితో నేను చేసే అల్లరులు..

తొలివలపు.. తొందరలు
ఉసిగొలిపే తెమ్మెరలు..

**చరణం 1:**

పిలిచే నీ కళ్ళు.. తెలిపే ఆకళ్ళు.. కరగాలి కౌగిళ్ళలో..

వలపించే ఒళ్ళు.. వలచే పరవళ్ళు.. కదిలే పొదరిళ్ళలో..

తెరతీసే కళ్ళు.. తెరిచే వాకిళ్ళు.. కలవాలి సందిళ్ళలో..
పూసే చెక్కిళ్ళు.. మూసే గుప్పిళ్ళు.. బిగిసే సంకెళ్ళలో

నీలో అందాలు నేనే పొందాలి.. నాకే చెందాలిలే!!

తొలివలపు తొందరలు.. ఉసిగొలిపే తెమ్మెరలు
చెలితో నేను.. చలితో నీవు చేసే అల్లరులు..

తొలివలపు తొందరలు.. ఉసిగొలిపే తెమ్మెరలు

తొలివలపు.. తొందరలు
ఉసిగొలిపే తెమ్మెరలు..

**చరణం 2:**
ఆహ్..ఆ ఆ ఆ ..హె హె హె హే..
ఆ ఆ ఆ.. ఓ ఓ ఓ..

కురిసే ఈ వాన ..తడిసె నాలోన.. రేపిందిలే తపన
కలిసే పరువాన.. వలపే విరివాన.. నీదే ఆలాపన

వణికే నీ మేన..సణిగే నా వీణ.. పలికిందిలే మోహన
విరిసే నా నవ్వు.. విరజాజి పువ్వు.. సిగలో నేనుంచనా..

నీలో రాగాలు నాలో రేగాలి.. నేనే ఊగాలిలే..

**తొలివలపు తొందరలు.. ఉసిగొలిపే తెమ్మెరలు**

**చెలితో నీవు.. చలితో నేను చేసే అల్లరులు..**

**తొలివలపు తొందరలు.. ఉసిగొలిపే తెమ్మెరలు**

**తొలివలపు..అహ్.. తొందరలు**

**ఉసిగొలిపే తెమ్మెరలు..**

**తొలివలపు.. తొందరలు**

**ఉసిగొలిపే తెమ్మెరలు..**